## గుట్టలో శాస్త్రోక్తంగా నిత్య తిరుకల్యాణం

స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, నవంబర్ 28 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. గురువారం ప్రధానాలయ మొదటి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో లక్ష్మీసమేతుడైన నారసింహస్వామిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతు సాగింది. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపి నిజరూప దర్శనంలో భక్తులకు స్వయంభూ నారసింహస్వామి దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన అత్యంత వైభవంగా సాగింది. ప్రధానాలయ ముఖ మండపంలో బంగారు పుష్పాలతో దేవేరులకు సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. సాయంత్రం వెండి మొక్కుజోడు సేవోత్సవంలో భాగంగా స్వామివారిని గరుఢ వాహనంపై, అమ్మవారిని తిరుచ్చి వాహనంపై వేంచేపు చేసి తిరుమాఢ వీధుల్లో ఊరేగించారు. రాత్రి స్వామి, అమ్మవార్లకు దర్బార్ సేవ, తిరువారాధన, సహస్రనామార్చన, శయనోత్సవ సేవను చేపట్టి ద్వారబంధనం గావించారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. కార్తిక మాసం సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు దీపారాధన, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. సుమారు 20వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.32,75,382 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

**నేడు తులసీ దామోదర కల్యాణోత్సవం**

కార్తిక మాసం స్వాతి నక్షత్రం సందర్భంగా మల్లాపురంలోని దేవస్థాన తోటలో ఉదయం తులసీ దామోదర కల్యాణోత్సవం, సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. అనంతరం తోటలో కార్తిక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా సుంకిశాల వేంకటేశ్వరస్వామి కల్యాణం

సుంకిశాల వేంకటేశ్వరస్వామి కల్యాణ వేడుకను నిర్వహిస్తున్న వేద పండితులు

వలిగొండ, నవంబర్ 28 : మండలంలోని సుంకిశాల గ్రామంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయం 27 వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులను రంగురంగుల పూలతో అలంకరించిన కల్యాణ వేదికపై ఉంచి మంగళ వాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఎదుర్కోళ్ల ఘట్టాన్ని వేదపండితులు రమణీయంగా నిర్వహించారు. కల్యాణ వేడుకను యాదగిరిగుట్ట ఆలయ విశ్రాంత ప్రధానార్చకుడు కారంపూడి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ అలువేలు మంగ, పద్మావతి అమ్మవార్ల మెడలో స్వామివారి మంగళసూత్రధారణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కల్యాణానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి కుటుంబ సభ్యులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను అందజేశారు. అనంతరం భక్తులకు వేంకటేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కల్యాణంలో పాల్గొన్న భక్తులు

## అభివృద్ధి పనులపై శిక్షణ

శిక్షణ సమావేశంలో అభివృద్ధి పనులను వివరిస్తున్న అధికారులు

బీబీనగర్, నవంబర్ 28 : మండల స్థాయిలో జరిగిన అభివృద్ధి పనులపై బీహార్ రాష్ట్రానికి చెందిన 40 మంది పంచాయతీ రిసోర్స్ ఆఫీసర్లకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎన్ఐఆర్‌డీ) అధికారులు ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలన వ్యవహారాలపై వివరించారు. అనంతరం మండలంలోని కొండమడుగు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామంలో జరిగిన పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, అదనపు డీఆర్‌డీఓ సురేశ్, డీపీఓ సునంద, ఎంఎస్ఓ సుభాషిని, ఎంపీఓ మాజిద్, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని వినతి

కలెక్టర్ కార్యాలయంలో అధికారి జగన్మోహన్ ప్రసాద్‌కు లెటర్ అందజేస్తున్న బసవలింగేశ్వర కాలనీ నాయకులు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 28 : మున్సిపాలిటీ పరిధిలోని బసవలింగేశ్వర స్వామి కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి జగన్మోహన్‌ప్రసాద్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఇటీవల కాలనీలో పర్యటించినప్పుడు మౌలిక వసతుల కోసం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఇచ్చిన లెటర్ అందజేశారు. కార్యక్రమంలో బసవలింగేశ్వర పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం, అధ్యక్షుడు గుండు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వేముల ఏలేందర్, నాయకులు కొంగరి విష్ణు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

● రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మేక అశోక్‌రెడ్డి

రామన్నపేట, నవంబర్ 28 : రైతులు పండించిన పత్తిని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన రైతుసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా లక్షా ఐదు వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారన్నారు. పండించిన పత్తిని రైతులు సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్తే గతంలో పంట నమోదు చేసుకోలేదని వారు వెనక్కి పంపుతున్నారని తెలిపారు. ఆరుగాలం కష్టించి పండించిన పత్తిని మధ్యదళారులకు తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకొని నమోదు కాని రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందించి కొనుగోలు చేయాలని కోరారు. లేకుంటే అందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమవేశంలో సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతుసంఘం అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయ్ భాస్కర్, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య, మీర్‌ఖాజా అలీ పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : పట్టణంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా సమీపంలో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యంలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. దీక్షా దివస్ ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చుడో.. తాను సచ్చుడో అని 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పురస్కరించుకొని దీక్షా దివస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిని భువనగిరిలోని ఆయన స్వగృహంలో పైళ్ల శేఖర్‌రెడ్డి కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, నాయకులు కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య, అబ్బగాని వెంకట్, తాడూరి భిక్షపతి పాల్గొన్నారు.

## దీక్షా దివస్‌కు వెయ్యి మందిని తరలిస్తాం

● బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట, నవంబర్ 28 : భువనగిరి జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ చౌరస్తా సమీపంలో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌కు మండలం నుంచి వెయ్యి మంది పార్టీ శ్రేణులు పాల్గొంటారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి అన్నారు. మండలంలోని బాహుపేట గ్రామంలో గురువారం పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామం నుంచి సుమారు 50 మంది పాల్గొనేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ఒకప్పుడు ఆంధ్రా పాలకుల చేతుల్లో ప్రజలు అల్లాడినట్లుగా రేవంత్‌రెడ్డి పాలనలో సైతం అదే స్థాయిలో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దీక్షా దివస్‌ను విజయవంతం చేసి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు మిట్టపల్లి వెంకటయ్య, నాయకులు కవిడె మహేందర్, ఆరె శ్రీనివాస్, కుండె క్రాంతి, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, విజయ్, సత్తిబాబు, శ్రీను, సత్యనారాయణ, ఐలయ్య, నాగరాజు, ప్రశాంత్, కర్ణాకర్ పాల్గొన్నారు.

## బ్రీఫ్ కేసుల పరిశ్రమలో అగ్ని ప్రమాదం

పరిశ్రమలో ఎగిసిపడుతున్న మంటలు

చౌటుప్పల్ రూరల్, నవంబర్ 28 : మండలంలోని బొర్రలగూడెం గ్రామ పరిధిలో గల వింటూ బ్రీఫ్‌కేసుల తయారీ పరిశ్రమలో గురువారం సాయంత్రం అగ్నిప్రమాదం సంభవించింది. బ్రీఫ్ కేసులు, బ్యాగుల తయారీకి సంబంధించిన పరిశ్రమ కావడంతో మంటలు ఒక్కసారిగా ఎగిసిపడ్డాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. చౌటుప్పల్ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు. ప్రమాదానికి గల కారణాలు, ఆస్తినష్టం సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది.

## 30న ఫార్మసీ ఇంటర్వ్యూలు

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : జిల్లాలోని యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించేందుకు ఈ నెల 30న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి పి.సాహితి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో హైదరాబాద్‌లోని అపోలో ఫార్మసీకి చెందినవారు పాల్గొని 60 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారిని సెలక్ట్ చేస్తారని చెప్పారు. డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ కలిగి ఉండి ఎస్ఎస్సీ, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ పూర్తి బయోడెటాతోపాటు సంబంధిత సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

## కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపుపై ప్రత్యేక శిక్షణ

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : జిల్లాలోని కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేపై జిల్లా వైద్యారోగ్య శాఖలోని వైద్యాధికారులకు, సిబ్బందికి ఒకరోజు శిక్షణ నిర్వహించినట్లు జిల్లా కుష్ఠు వ్యాధి నిర్మూలన ప్రోగ్రామ్ అధికారి డాక్టర్లు టి.సాయి, శోభ తెలిపారు. పట్టణంలోని వెటర్నరీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కుష్ఠువ్యాధి నిర్మూలన శిక్షణలో వారు మాట్లాడారు. డిసెంబర్ 2 నుంచి 15వరకు 14 రోజులపాటు జరిగే కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంపై జిల్లాలో 705 బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,408 మంది ఆశ వర్కర్లు, 104 మంది సూపర్‌వైజర్లను సర్వేకు వినియోగించుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని గృహాలను సందర్శించి అనుమానితులను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారి రక్త నమూనాలు పరీక్షల కోసం జిల్లాకు పంపించాలని వైద్యారోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, రాములు, మాధవి, బసవరాజు, రమశ్రీ, వైద్యాధికారులు, కుష్ఠు వ్యాధి నిర్మూలన అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

● బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేశ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేశ్

బీబీనగర్, నవంబర్ 28 : పేద విద్యార్థుల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని, మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ దురదృష్టకరమని బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 48 మంది విద్యార్థులను సీఎం రేవంత్‌రెడ్డి పొట్టన పెట్టుకున్నారన్నారు. అవి విద్యార్థుల ఆత్మహత్యలు కావు.. ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ గురుకులాలు కాంగ్రెస్ ఏడాది పాలనలోనే అస్తవ్యస్తంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేనా ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. హాస్టళ్ల దుస్థితిపై కనీసం సమీక్ష పెట్టలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థిని శైలజ మృతికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్‌వీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ మున్నా, జక్కి నరసింహ, బాదిని రాముగౌడ్ పాల్గొన్నారు,

## ఇష్టానుసారంగా చెత్త వేస్తే జరిమానా తప్పదు

● మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి

గణపతి టెక్స్‌టైల్స్ యజమానికి జరిమానా విధించి స్లిప్ అందజేస్తున్న మున్సిపల్ సిబ్బంది

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : పట్టణంలో గుర్తించిన ప్రదేశాల్లో కాకుండా ఇష్టానుసారంగా చెత్త వేసి పట్టణాన్ని అపరిశుభ్రంగా చేసిన వారికి జరిమానా తప్పదని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి అన్నారు. పట్టణంలోని గణపతి టెక్స్‌టైల్స్ యాజమాన్యం మెయిన్ రోడ్డుపై చెత్త వేయడంతో కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మున్సిపల్ సిబ్బంది రూ.2వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వ్యాపారులు, ఇంటి యజమానులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్త వేయాలని, ఇష్టానుసారంగా వేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు.

# జ్యోతిరావు పూలే సేవలు స్ఫూర్తిదాయకం

ఆలేరు టౌన్ : పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ, ఉపాధ్యాయులు

వలిగొండలో జ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

ఆలేరు టౌన్/ భువనగిరి అర్బన్/ రామన్నపేట/ మోత్కూరు/ వలిగొండ, నవంబర్ 28 : మహాత్మా జ్యోతిరావు పూలే సమాజానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. పూలే 134వ వర్ధంతి సందర్భంగా జిల్లాలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆలేరు పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర పాఠశాల ఆవరణలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.సురేఖ మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం కావాలని కోరుకున్న మహోన్నత మానవతా మూర్తి పూలే అన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ గీతాదేవి, ఆర్.ప్రసన్న, జెఎల్ రవికుమార్, జెఐ రామారావు, బి.కిరణ్‌కుమార్, కె.స్వప్న, సంధ్య పాల్గొన్నారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్‌పూర్ చౌరస్తా సమీపంలోని పూలే విగ్రహానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రామన్నపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ మార్పు కోసం పూలే చేసిన పోరాటాలను పలువురు కొనియాడారు. మోత్కూరులోని పూలే విగ్రహానికి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. పార్టీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశ్, నాయకులు మర్రి అనిల్‌కుమార్, నరేశ్, విద్యాసాగర్, ఆంజనేయులు, తిరుమలేశ్, లక్ష్మి, మత్స్యగిరి పాల్గొన్నారు. వలిగొండలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అందరికీ విద్య అందాలని, సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అన్నారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ లింగం, నాయకులు నర్సింహ, గణేశ్, సుదర్శన్, లక్ష్మయ్య, నరేశ్, మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులకు మాఫీ చేయాలి

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ బ్యాంకు పరిధిలో రుణమాఫీ కాని రైతులకు వెంటనే మాఫీ చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని, చందుపట్ల పీఏసీఎస్ బ్యాంకు పరిధిలోని రైతులకు ఎందుకు మాఫీ జరుగలేదని అన్నారు. బ్యాంకు పరిధిలో ఉన్న రైతులందరికీ ఇబ్బంది లేకుండా త్వరగా రుణమాఫీ చేయాలని, ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి, బ్యాంకు అధికారులకు సూచించారు.

## భీమలింగేశ్వరస్వామి క్షేత్రాభివృద్ధికి కృషి చేస్తా

● భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల కోసం మనియండ్లగుట్ట వద్ద కలెక్టర్ హనుమంతరావుతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ, నవంబర్ 28 : మండలంలోని సంగెం గ్రామ పరిధిలోని భీమలింగేశ్వరస్వామి పుణ్యక్షేత్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మూసీ నది సంగమ క్షేత్రం భీమలింగేశ్వరస్వామిని కలెక్టర్ హనుమంతరావుతో కలిసి గురువారం దర్శించుకొని పూజలు చేశారు. కలెక్టర్, ఆర్కిటెక్చర్ అనుజైన్‌తో దేవాలయ నిర్మాణం, మూసీ నదిపై బ్రిడ్జి, భీమలింగం చుట్టూ చేయవలసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు కోసం మండలంలోని రెడ్లరేపాక గ్రామ పరిధిలోని మనియండ్లగుట్ట సమీపంలో కలెక్టర్, రెవెన్యూ అధికారులతో స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**బస్టాండ్ సందర్శన**

భువనగిరి అర్బన్ : పట్టణంలోని బస్టాండ్‌ను ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి ప్రయాణికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. భువనగిరి బస్టాండ్ నుంచి ఇతర ప్రదేశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా త్వరలో బస్సులు అందుబాటులోకి తేస్తామని అన్నారు.

**విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల**

భూదాన్ పోచంపల్లి : మున్సిపాలిటీలోని ముక్తాపూర్ గ్రామంలో డిసెంబర్ 6న నిర్వహించే మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్, కొంగరి భాస్కర్ విగ్రహాల ప్రతిష్టాపన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ కొండమడుగు రాజు, చెన్నకేశవ దేవస్థానం చైర్మన్ కొండమడుగు ఎల్ల స్వామి, నాయకులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఐలయ్య

ఆలేరు టౌన్, నవంబర్ 22 : మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలుర వసతి గృహాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయురాలు గీతాదేవిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహంలో మౌలిక వసతులపై ఆరా తీశారు. పాఠశాల పరిసరాలు, వంట గది, కూరగాయలు, పండ్లు, మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగులు, భోజన సదుపాయం, విద్యాభ్యాసం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు కిష్టయ్య, నీలం పద్మ, ఎజాస్, వెంకటేశ్వర్లు, కుమార్, శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**నిధులు మంజూరు చేయాలని వినతి**

ఆత్మకూరు(ఎం) : మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. మండలానికి త్వరలోనే రూ.కోటి మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారని తెలిపారు. ఓబీసీ మండలాధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేశ్ పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

● కలెక్టర్ హనుమంతరావు

మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి అర్బన్, నవంబర్ 28 : ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతరావు జిల్లా అధికారులకు సూచించారు. పట్టణంలోని జడ్పీ కార్యాలయంలో ఎంపీడీఓలు, మండల ప్రత్యేకాధికారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలో ప్రతి కుటుంబ వివరాలు పొందుపర్చాలన్నారు. ఒకవేళ ఇంట్లో సభ్యుల వివరా